చురకలు
31వ వసంతంలోకి
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 08 ఫిబ్రవరి 2026
పేజీలు : 8

# రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు గెలుస్తాం

- ◆అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పాజిటివ్‌గా ఉన్నారు
- ◆మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది నామమాత్రపు నిధులు
- ◆పట్టణీకరణ కోసం ప్రత్యేక నిధులు
- ◆మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి



**చురకలు ప్రతినిధి జగిత్యాల ఫిబ్రవరి 07 :** మున్సిపల్ ఎన్నికల్లో వందకు వంద శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తోకలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు

2లో

## మెట్‌పల్లిలో బీజేపీ రాష్ట్ర ఇంచార్జీకి

# ఘన స్వాగతం



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఫిబ్రవరి,07 :** మెట్‌పల్లి పట్టణంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ అభయ్ పటేల్‌కు ఘనస్వాగతం లభించింది. మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా జిల్లాల పర్యటనలు చేస్తున్న సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ అభయ్ పటేల్ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని బీజేపీ కార్యాలయానికి వచ్చారు. పట్టణానికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర ఇంచార్జీ అభయ్ పటేల్‌కు పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు .అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ అభయ్ పటేల్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీలు,పార్టీ ప్రతినిధులకు,సలహాలు సూచనలు అందించారు.

2లో

## మున్సిపల్ ఎన్నికల్లో..

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అభివృద్ధికి మలుపు

- ◆హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తున్నాం
- ◆మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
- ◆హుజురాబాద్లో కాంగ్రెస్ రోడ్ షో
- ◆హాజరైన మంత్రి పొన్నం, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, ఫిబ్రవరి 7 :** మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో మంచి మెజారిటీతో విజయం సాధించబోతున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా రోడ్ షో జరిగింది. దీనికి మంత్రి తుమ్మలతోపాటు రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోపే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ సౌకర్యాన్ని, గృహలక్ష్మి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కలలు నిజం చేసే ఇందిరమ్మ ఇళ్లు, పేదల సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వంగా పేదలకు ఉచిత సన్న బియ్యాన్ని అందజేశామని ఇలాంటి సంక్షేమ పథకాలతో దేశంలోనే సంక్షేమ పథకాలను అమలులో ఆదర్శంగా నిలిచామని, ఇలాంటి పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు రాష్ట్రం అంతటా అన్ని ఎన్నికల్లో ఆదరిస్తున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మరిన్ని నిధులు ఇవ్వడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ఇంచార్జిగా ప్రణవ్ మంచి పనులు చేస్తున్నాడని, ఇక్కడి ఎమ్మెల్యే చిల్లర వేషాలతో హుజూరాబాద్ అభివృద్ధికి విరోధకుడిగా నిలుస్తున్నాడని విమర్శించారు. గతంలో ఈ ప్రాంతానికి సేవ చేసిన పార్టీగా ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రాబోయే 3 ఏళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు. ఈ రోడ్ షోలో హుజూరాబాద్ మున్సిపల్ నుండి భారీ సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- ◆అభివృద్ధిని సాధించండి
- ◆రాష్ట్రమంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ చెన్నూరు ఫిబ్రవరి 7 :** చెన్నూరు మున్సిపల్ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధిని కలిసికట్టుగా సాధించాలి అని కార్మిక గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం ఆయన చెన్నూరులో మున్సిపాలిటీ ఎన్నికలను ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. గత ప్రభుత్వ హయాంలో కొత్తగాలు రాకుండా చేసిందని టెండర్లలో పాల్గొన్న తో కొత్త గనులు రాలేదని ఆయన అన్నారు. దీంతో ఈ ప్రాంత ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గడం జరిగిందని స్పష్టం చేశారు. సింగరేణి నిధులను సిరిసిల్ల సిద్దిపేటలకు తరలించి ఈ ప్రాంతానికి అన్యాయం చేశారని అన్నారు. సింగరేణి సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందని అన్నారు. తాను ఇక్కడ ఆర్కే ఫైవ్ గాని తీసుకువచ్చానా అని దీంతో యువతకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్న సంపాదనలో

2లో

# పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

- ◆ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్
- ◆సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 07 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విధులకు హాజరయ్యే వారు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ కోసం సిద్ధం చేసిన ఫారాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు అందుబాటులో ఉంటాయని,8వ తేదీ ఆదివారం కూడా ఓటు హక్కు వినియోగించుకో వచ్చని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేవారు సంబంధిత ఫారాలు అన్ని జత చేసి తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. పరిశీలనలో నోడల్ అధికారి లక్ష్మీరాజం ,తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 7 :** మెట్‌పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని శనివారం మెట్పల్లి కమిషనర్ టి.మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పట్టణ కేంద్రంలోని మెప్మా భవనంలో ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక కౌంటర్లలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిఈ నాగేశ్వర్ రావు,ఆర్వో అజ్మతుల్ల బేగ్,టిపివో రాజేంద్రప్రసాద్, టిఎంసి సోమిడి శివ, ముజీబ్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో బీజేపీ రాష్ట్ర ఇంచార్జీకి ఘన స్వాగతం



**మొదటి పేజీ తరువాయి...**పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి పార్టీకి ఓటేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి బీజేపీ ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, ఎన్నికల జోనల్, వార్డు ఇంచార్జీలు వడ్డేపల్లి శ్రీనివాస్, ఏలేటి నరేందర్ రెడ్డి, బద్దం గంగాధర్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**మొదటి పేజీ తరువాయి...**కేసీఆర్ ఫ్యామిలీ ఆస్తుల పంచాయతీ నడుస్తుందని ఆసుల కోసం అన్న చెల్లెలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని అన్నారు. చెన్నూరు మున్సిపల్ లో 100 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 250 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని ప్రతి కుల సంఘాలకు కమిటీ హాల్స్ నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి 28 కోట్ల రూపాయలు ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటు వేయాలని అన్నారు.

# అభివృద్ధికి పునాది నాటి బిఆర్ఎస్ పాలన

**-కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో చేసిందేమిలేదు**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 07 :** బీఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి పునాది వేసిన పాలనఅని, హుజురాబాద్ నియోజకవర్గంలో కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.శనివారం హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి3వ వార్డు,2వ వార్డులలో అభ్యర్థులకు మద్దతుగా జరిగిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు,తాగునీటి సరఫరా, రహదారులు,మున్సిపల్ మౌలిక వసతులు,పేదల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని అన్నారు.రైతుబంధు,రైతు బీమా,కంటి వెలుగు,కెసిఆర్ కిట్టు, వృద్ధులు వితంతువులువికలాంగులకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మిషాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు భరోసాగా నిలిచాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో తీవ్ర గందరగోళం నెలకొందని, రైతులకు పూర్తి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.సంక్షేమ పథకాలు అస్తవ్యస్తంగా మారాయని విమర్శించారు.ప్రజలు కోరుకున్న అభివృద్ధి కాకుండా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ,రోడ్లు,తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలకు బీఆర్ఎస్ పాలనలోనే శాశ్వత పరిష్కారాలు జరిగాయని,మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చామని పాడి కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు. గత మున్సిపల్ చైర్మన్ గా ఉన్న గందె రాధిక శ్రీనివాస్ హుజురాబాద్ పట్టణంలో కోట్లాది రూపాయలతో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి, కేసీఆర్ గారి నాయకత్వంపై మరోసారి విశ్వాసం ప్రకటించాలని ప్రజలకు పాడి కౌశిక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు గెలుస్తాం



**మొదటి పేజీ తరువాయి...** పాజిటివ్‌గా ఉన్నారని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 100శాతం మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు.తన రాజకీయ అనుభవంలో అధికార పార్టీకి లోకల్ బాడీ ఎన్నికల్లో ఇలాంటి పాజిటివ్ ఉండడం అరుదు అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి పార్టీకి చెప్పుకోవడానికి ఏమీ లేదని మంత్రి ఉత్తమ్ అన్నారు.పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని మున్సిపాలిటీలు మౌలిక సదుపాయాల కల్పన కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల్లో రెబల్స్‌గా పోటీపై మంత్రి స్పందించారు. రెబల్స్ పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విజయానికి వచ్చే ఇబ్బంది ఏమీ లేదని మంత్రి స్పష్టం చేశారు.మున్సిపాలిటీలకు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఇస్తుందని బిజెపి చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చీకటి బతుకుల్లో 'చూపు'రేఖ

**-పేదల కళ్లలో ఆనందపు కాంతులు**
**-లయన్స్ క్లబ్ విజన్ కేర్ సేవలకు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి ఘన సన్మానం**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 7 :** కళ్లు లేనిదే లోకం లేదు.. ఆ కళ్లకు వెలుగునివ్వడమే పరమావధిగా సాగుతోంది లయన్స్ క్లబ్ విజన్ కేర్ ప్రస్థానం.పేదరికంలో మగ్గుతూ,కంటి చూపు కోల్పోయి అంధకారంలో ఉన్న వేలాది మంది జీవితాల్లో ఈ సంస్థ కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. లయన్స్ క్లబ్ అందిస్తున్న ఈ నిరుపమాన సేవలను గుర్తించిన చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల & ఆసుపత్రి యాజమాన్యం,శనివారం నాడు క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతను చాటుకుంది.సేవయే మార్గం..వెలుగే లక్ష్యం కొనసాగుతుంది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు,నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ మాట్లాడుతూ సంస్థ సేవా స్ఫూర్తిని వివరించారు.. ఉచిత శస్త్ర చికిత్సలు ఉమ్మడి కరీంనగర్,అదిలాబాద్ జిల్లాల నుండి ప్రతి నెలా సుమారు 240 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు.అత్యాధునిక సాంకేతికతతో ఎటువంటి కోత,కుట్టు లేని 'ఫాకో' పద్ధతిలో అత్యాధునిక చికిత్స అందిస్తున్నారు. దీనివల్ల రోగులు కేవలం 10 రోజుల్లోనే కోలుకుని తమ పనుల్లో నిమగ్నమవ్వచ్చు. కేవలం ఆపరేషన్ మాత్రమే కాదు.. మారుమూల ప్రాంతాల నుండి వచ్చే పేదలకు ఉచిత రవాణా, భోజన సౌకర్యాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నారు. చూపు తిరిగి రావడంతో కళ్లలో వెలుగు మాత్రమే కాదు.. ఆ కుటుంబాల్లో మళ్లీ జీవనోపాధి దొరుకుతుందన్న ఆశ నిండుతోంది.ఆ సంతృప్తే మాకు అసలైన పురస్కారం." అని పూదరి దత్తాగౌడ్ అన్నారు. మానవత్వానికి మారుపేరు కేవలం కంటి చూపు మాత్రమే కాకుండా, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడే నిరుపేదలకు కూడా అవసరమైన ఉచిత శస్త్ర చికిత్సలు అందిస్తూ లయన్స్ క్లబ్ మానవత్వాన్ని చాటుకుంటోంది. సమాజంలో ఆరోగ్యం అన్నది అందరికీ అందాలన్న ఉద్దేశంతో వైద్యులు, క్లబ్ ప్రతినిధులు సమన్వయంతో చేస్తున్న ఈ కృషిని ఆసుపత్రి యాజమాన్యం కొనియాడింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు,ఆసుపత్రి ప్రతినిధులు మాట్లాడుతూ..సమాజం పట్ల బాధ్యతగా లయన్స్ క్లబ్ చేస్తున్న ఈ పనులు అందరికీ ఆదర్శప్రాయమని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో చల్మెడ్ ఆనందరావు మెడికల్ కళశాల డైరెక్టర్ డా.సూర్యనారాయణ రెడ్డి,ప్రిన్సిపాల్ డా.సయ్యద్ ఆసిమ్ అలీ,సూపరిండెంట్ డా.రామకృష్ణ ప్రసాద్,నేత్రవైద్య విభాగదిపతి డా.రఘు,డా.అనిల్ కుమార్,డా.సింధు సులేఖ, డా.లక్ష్మీప్రసన్న,డా.శ్రావణ్ పాల్గొన్నారు.

# తాత, నానమ్మలను గెంటేసిన మనువుడు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 7 :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన రాయి భీమయ్య (85),రాయి గంగరాజు( 80)అనే వృద్ధ తాత, నానమ్మ లను మనుమడు శివ కుమార్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. ఈ విషయంలో ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవి కాంత్ కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల పోషణ రక్షణ చట్టం కింద మనుమడు సాయికుమార్, కోడలు జల పై కేసు నమోదు చేశారు. అనంతరం ఆర్డీవో



కార్యాలయ ఆవరణలో విలేకరుల కు నానమ్మ గంగరాజు తమ గోడు ను వినిపించారు. మా స్వార్జిత భూములు సైతం మరణించిన మా కొడుకు కు పట్టా చేయగా కోడలు తన పేరిట పట్టా చేయించుకున్నదని, మాకు తిండి, వైద్య ఖర్చులు పెట్టమంటే అనారోగ్యం తో ఉన్న నాభర్త కొట్టగా రొండి విరిగి నడవలేని స్థితిలో ఉండగా మమ్మల్ని మా స్వంత ఇంట్లోంచి గెంటి వేయగా మా చిన్న కూతురు రాధ వద్ద జీవనం గడుపుతున్నామని, మమ్మల్ని హింసలకు గురి చేసి వెళ్లగొట్టిన మా మనుమడు శివ కుమార్, కోడలు జల పై చర్యలు తీసుకుంటూ, మా స్వంత ఇంటిలో మేము ఉండేందుకు, మాకు పోషణ, వైద్యఖర్చులు మా మనుమడు, కోడలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలిని, ఆర్డీవో కు, ఎస్పీ కి ఫిర్యాదు చేశామని ఆ వృద్ధ తాత, నానమ్మలు తెలిపారు. ఆ వృద్ధుల వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు,న్యాయవాది హరిఅశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారులు రిటైర్డ్ తహసీల్దార్ పి.సి.హన్మంత్‌రెడ్డి,నాయిని సంజీవరావు,వెల్ముల ప్రకాష్ రావు, సత్యనారాయణ తధితరులున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చురకలు విలేకరి, వెల్గటూర్, ఫిబ్రవరి 7 :** వెల్గటూర్ మండలంలో జగదేవుపేట గ్రామంలోని ఓ నిరుపేద కుటుంబానికి చెందిన సంతపూరి ప్రవీణ్ గత ఏడు సంవత్సరాల క్రితం తాటి చెట్టు పై నుండి కింద పడడటంతో వెన్నుపూస కు బలమైన దెబ్బ తగిలి మంచానికే పరిమితమయ్యాడు.అలాగే ప్రవీణ్ తల్లి కాలు విరిగి ఇంటి వద్దనే ఉండటంతో గ్రామానికి చెందిన యువ నాయకుడు



ఎర్రగోకుల శశి కుమార్ జగదేవుపేట గ్రామంలోని వాట్సాప్ గ్రూపులో నిరుపేద కుటుంబానికి చెందిన ప్రవీణ్ కు మనవంతు ఆర్థిక సహాయం అందజేత్తమని వాట్సప్ గ్రూపులో అప్పీల్ చేయగా స్పందించిన గ్రామస్థులు, యువకులు కు ఎవరికి తోచినంత వారు ఆర్థిక సహాయం చేసారు.దీంతో సుమారు రూ.40వే వేల జమ కాగ శనివారం ప్రవీణ్ ఇంటికి స్థానిక సర్పంచ్ నల్ల తిరుపతి చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేసి గ్రామ ప్రజలు యువకులు వారి దాతృత్వన్నీ చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి,కొర్రీ సురేందర్, ఎర్రగోకుల శశి కుమార్,కొర్రీ సతీష్, సలాది సంతోష్,క్యాతం చిట్టి ఉన్నారు.

# ఎన్నికలు సుజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు

**-పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ( గోదావరిఖని) ఫిబ్రవరి 7 :** ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికలకు గాను కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడం జరుగుతుందని పటిష్ట భద్రత నిర్వహించడం జరుగుతుందని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలించిన పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి మడత రమేష్ పరిశీలించారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తో కలిసి అశోక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్, 7 ఎల్ ఈ పి, తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలపై, పోలింగ్ కేంద్రాల



పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలను డీసీపీ అధికారులతో చర్చించారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిబంధనలు ఖచ్చితంగా పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ కు వచ్చే ఓటర్లకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ఘనంగా రామబాయ్ 128వ జయంతి వేడుకలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 07 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి లో బి ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 128వ జయంతి వేడుకలు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ రచనకు ప్రత్యక్ష కారణం రామబాయ్ అని భావితరాల జాతి పిల్లల భవిష్యత్ కోసం తన పిల్లలను త్యాగం చేసిన త్యాగశీలి తల్లీ రామబాయి అని యూత్‌సబ్యులు



కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షు లు గడ్డమీది సాయి చంద్ ఆధ్వర్యంలో నిర్వహించగాముఖ్య అతిథిగా రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.కార్యక్రమంలో గుర్రాల రాజి రెడ్డి, స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్ గౌడ్, 9 వార్డు సభ్యులు పాశం హరీష్,స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు మారుపాక హరీష్, ముద్రకోళ్ల సాయి ప్రేమ్, పందిర్ల సుధాకర్ గౌడ్, ఎండీ జబ్బార్,ఫీల్డ్ అసిస్టెంట్ అందే చందయ్య, శ్రీనివాస్, తీగల ప్రకాష్ గౌడ్,అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు పసుల బాల కిషన్, పాశం అశోక్,పుట్టి సన్నీ,కొర్రి ప్రణయ్, అందే సురేష్, పాశం సాగర్,బండి సత్తయ్య,పెండ్యాల లక్ష్మి నర్సయ్య,అందే సమూయేల్,అందే దేవ చంద్రం, అందెలింగం పాల్గొన్నారు.

# కనీస అభ్యసన స్థాయిలను ప్రతి విద్యార్థి సాధించాలి

**-జిల్లా విద్యాధికారి కె. రాము**





**చురకలు ప్రతినిధి కోరుట్ల ఫిబ్రవరి 07 :** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు 3వ తరగతి FLS (Fundamental Learning Studies) పై శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో 3వ తరగతి విద్యార్థులు కనీస అభ్యసన స్థాయిలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు విద్యార్థులు చదవడం రాయడం గణితంలో నాలుగు ప్రాథమిక ప్రక్రియలు వంటి అంశాలలో ప్రావీణ్యం సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికా బద్ధంగా బోధన చేయాలని అన్నారు ఫిబ్రవరి 26న రాష్ట్ర స్థాయిలో పరీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి సీహెచ్ సత్యనారాయణ కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్. కృష్ణమోహన్ రావు రిసోర్స్ పర్సన్స్ జి.రణధీర్ అన్నంమహేష్ సిరిపురం రాజేష్ సీఆర్పీలు పి.గంగాధర్ సత్యనారాయణ మాన్విత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల నృత్యోత్సవంలో మెరిసిన శ్రీ చైతన్య విద్యార్థులు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఫిబ్రవరి 7 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అరుణాచలంలోని లంభోదర అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అరుణాచల నృత్యోత్సవ ప్రదర్శనలో పాల్గొని ప్రేక్షకులకు కనువిందు చేశారు. నృత్య ప్రదర్శనలో మెరిసి మెప్పించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ పాఠశాల డాన్స్‌మాస్టర్ జి. నర్మద, ప్రిన్సిపల్ ఎ.జ్యోతి,రాజేష్,సమత,మమత,వనజ,ఆండాళ్,రజిత,కళ్యాణి, సంధ్య,మల్లీశ్వరి,అంజలి,మంజు భార్గవి,నవ్య,అనూష,సాహితి,శిరీష,కార్తిక, సువర్ణ, శిరీష,మానస,అనిత విద్యార్థులను అభినందించారు.

# రాష్ట్ర రహదారిపై నిలిచిన లోడ్ టిప్పర్



**చురకలు విలేకరి,వెల్గటూర్, ఫిబ్రవరి 7 :** మండల కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద రాయపట్నం కరీంనగర్ రాష్ట్ర రహదారిపై క్రేషర్ నుంచి భారీ లోడ్ తో వచ్చిన టిప్పర్ నిలిచిపోవడంతో రహదారిపై వెళ్లే వాహనం దారులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. శుక్రవారం రాత్రి ఓవర్ లోడ్ తో వెళ్లే టిప్పర్ అకస్మాత్తుగా రోడ్డు పై నిలవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రేషర్ల నుండి పరిమితికి మించి ఓవర్ లోడ్ లతో వెళ్లే వాహనాల ద్వారా రోడ్లు దెబ్బతినడం తో పాటు వాహనదారులు బాటచారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధిక లోడ్ తో వెళ్లే టిప్పర్ ల పై అధికారులు ఓ కన్నేసి ఉంచకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహన దారులు చెప్పకనే చెపుతున్నారు.

# జగ్గసాగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-రూ.30 లక్షలతో ఐకేపీ భవన నిర్మాణానికి భూమి పూజ**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 7 :** మెట్పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో 30 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన 3 ఐకేపీ భవన నిర్మాణానికి సర్పంచ్ పుల్ల సాయగౌడ్ శనివారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, వారి కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఈ భవనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నాణ్యతతో, త్వరితగతిన ఈ భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్య, వార్డ్ మెంబర్లు నిమ్మల సాయమ్మ, చేపూరి అంజమ్మ, కోరం బావాయి, కొత్తూరి రాజేశ్వర్ ఐకేపీ సిబ్బంది సీసీ సూరయ్య, విఓలు పుష్ప, సంధ్య, రేఖ, మహిళా సంఘం అధ్యక్షులు, సభ్యులు గ్రామ ప్రజలు గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నందుకు మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# వరద నీటి ప్రవాహంపై జీఎం మధుసూదన్ క్షేత్రస్థాయి పరిశీలన



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి) ఫిబ్రవరి 7 :** రామగిరి రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నపూర్ భూ నిర్వాసితుల పునరావాస (ఆర్ అండ్ ఆర్) కాలనీలో శనివారం ఆర్జీ-3 జనరల్ మేనేజర్ మధుసూదన్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. వరద నీటి ప్రవాహం, కాలువల సామర్థ్యం, మౌలిక వసతుల పరిస్థితిని నేరుగా పరిశీలించిన ఆయనకు రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు సమస్యను వివరించారు. సీటు క్వార్టర్ల నుంచి లద్నపూర్ (లక్ష్మీనగర్ ప్లాట్స్) గుండా, నూతన లద్నపూర్ ప్లాట్స్ మీదుగా రత్నాపూర్ ప్రాథమిక పాఠశాల సమీపం నుంచి వాగులో కలిసే ప్రధాన కాలువను జీఎం మధుసూదన్ పరిశీలించారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ కాకుండా, నిరవధికంగా ప్రవహించేలా కాలువ రూపకల్పన ఉందా అనే అంశాన్ని సవివరంగా పరిశీలించారు. అలాగే, ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్మించనున్న పాఠశాల భవనం పనుల పురోగతి, విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించే విధానం, భవనం చుట్టుపక్కల డ్రైనేజీ పరిస్థితిని పరిశీలించారు. రత్నాపూర్ నుండి ఈ నూతన పాఠశాలకు చేరుకునే అప్రోచ్ రోడ్డు పరిస్థితిని జీఎం దృష్టికి తీసుకెళ్లిన సర్పంచ్ ప్రతిమ పీవీరావు అందుకు వీలు గల రహదారిని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. వర్షకాలంలో రహదారిపై నీరు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జీఎం మధుసూదన్ మాట్లాడుతూ, భూ నిర్వాసితుల కాలనీలో వర్షపు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. కాలువల వెడల్పు సరిపోని ప్రాంతాల్లో అవసరమైన మేరకు విస్తరించి, వరద నీరు ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు పారేలా చర్యలు తీసుకోవాలని సివిల్ డీజీఎం రాజేంద్రప్రసాద్‌కు ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు పటిష్టంగా ఉండాలన్నదే సింగరేణి యాజమాన్య లక్ష్యమని జీఎం స్పష్టం చేశారు. భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినప్పటికీ సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనతో ఆర్ అండ్ ఆర్ కాలనీలో మౌలిక వసతుల మెరుగుదలపై అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది.

# పెద్దపల్లి మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం

**-కోట్లరూపాయలతో పెద్దపల్లి పట్టణం అభివృద్ధి**
**ఓట్ల కోసం వస్తున్న -బీఆర్ఎస్, బీజేపీలను తరిమి కొట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి**
**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) ఫిబ్రవరి 7 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని 2 వ పాస్తాం లక్ష్మి వార్డు, 8వ ఎరుకల కల్పన వార్డు, 09వ ఎండీ నాదీమ్ వార్డుల్లో 21 వ వార్డు నుగుల్లా మల్లయ్య ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించి అదేవిధంగా వివిధ కూడళ్లలో రోడ్డు షో నిర్వహించి రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకవచ్చామన్నారు. పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోతో పాటు బైపాస్ రోడ్డు మంజూరు చేయించామన్నారు. ప్రధాన హదారులను అభివృద్ధి చేయడంతోపాటు వీధుల్లో సిమెంట్రోడ్లు,మురికి కాలువలు నిర్మిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణపనులు జరుగుతున్నాయని, వాకర్స్ నడిచేందుకు వీలుగా మైదానాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణంలోని అనివాడలకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, రైతులకు 2లక్షల వరకు రుణమాఫీచేసి, 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమచేశామన్నారు. ఆరోగ్య శ్రీద్వారా 10లక్షలవరకు పెంచి ఉచితవైద్యాన్ని అందిస్తు న్నామని గుర్తుచేశారు. ఓట్ల సమయంలో వచ్చే బీఆర్ఎస్. బీజేపీలనిప్రజలుతరిమి కొట్టాలన్నా రు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్నిచూసి ఈనెల 11న జరగనున్నఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా వార్డుల ఇంచార్జు మరియు కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవానికి మంత్రి అడ్లూరికి ఆహ్వానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఫిబ్రవరి 7 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల15ఆదివారం జరిగే మహాశివరాత్రి ఉత్సవంలో పాల్గొనాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్‌ను కోరుతూ శనివారం కోటిలింగాల ఆలయ కార్యనిర్వాహణాధికారి కాంతారెడ్డి,చైర్మన్ పూదరి రమేష్‌లు ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానపత్రంఅందజేశారు. గోదావరి పుణ్య స్నానాలతో పాటు కోటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంజీవ్ శర్మ,ఆలయ క్లర్క్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగ్గసాగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-రూ.30 లక్షలతో ఐకేపీ భవన నిర్మాణానికి భూమి పూజ**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,ఫిబ్రవరి 7 :** మెట్పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో 30లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన 3 ఐకేపీ భవన నిర్మాణానికి సర్పంచ్ పుల్ల సాయగౌడ్ శనివారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, వారి కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి ఈ భవనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.నాణ్యతతో,త్వరితగతిన ఈ భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌కుమార్,ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్య, వార్డ్ మెంబర్లు నిమ్మల సాయమ్మ,చేపూరి అంజమ్మ,కోరం బావాయి, కొత్తూరి రాజేశ్వర్ ఐకేపీ సిబ్బంది సీసీ సూరయ్య,విఓలు పుష్ప,సంధ్య,రేఖ,మహిళా సంఘం అధ్యక్షులు,సభ్యులు గ్రామప్రజలు గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతు న్నందుకు మహిళా సంఘాల సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 7 :** జగిత్యాల రూరల్ మండలంలోని చల్గగల్ సబ్ స్టేషన్లో సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు ఏడిఈ జవహర్లాల్ నాయక్ తెలిపారు. చల్గల్ 33/11 కెవి సబ్ స్టేషన్ లో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల పరిష్కార వేదికను నిర్వహిస్తామని, ఈ కార్యక్రమంలో వినియోగదారుల విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జగిత్యాల టౌన్ సబ్ డివిజన్ పరిధిలోని జగిత్యాల టౌన్-1, టౌన్-2, టౌన్-3, పొలాస, చల్గల్ సెక్షన్లకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార ఫోరమ్ చైర్పర్సన్ ఎరుకల నారాయణ జిల్లా విద్యుత్ ఉన్నతాధికారులు కూడా పాల్గొంటారని, వినియోగదారులు తమ సమస్యలను ప్రత్యక్షంగా వివరించి పరిష్కారానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

**-సిరిసిల్ల మున్సిపాలిటీ పైన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేద్దాం**
**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 07 :** కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి!సిరిసిల్ల మున్సిపాలిటీ పైన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేద్దామని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల మున్సిపాలిటీలోని 27వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంజుమ్ ఆరా బేగం ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని 27వ వార్డులో శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని ఇందిరమ్మ మహిళాశక్తి కింద మహిళలకు చీరలు పంపిణి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో పెట్రోలు బంకులు ఎరువులు విత్తనాల విక్రయ కేంద్రాలు పెట్రోల్ బంకులు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా



నిర్వహించడం జరుగుతుందన్నారు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రైతులకు రుణమాఫీ రైతు బంధు ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రేషన్‌కార్డు లేని వాళ్ళకి రేషన్ కార్డులు ఇప్పించడం జరిగిందని అదేవిధంగా పెద్దవారితో సమానంగా పేదవారు కూడా సన్న బియ్యం అన్నం తినాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం అందజేస్తున్నారన్నారు. 10ఏళ్ళలో బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ ప్రభుత్వం ఏంచేసింది రెండు సంవత్సరాల కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమి చేసిందో ఆలోచించి సిరిసిల్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అందరిని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైద్య శివప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండుఏళ్ళు పూర్తి చేసుకుందని మరో మూడు ఏళ్లు అధికారంలో ఉంటుందని అభివృద్ధి గాని సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే అది సాధ్యమవుతుందని ఆయన గుర్తు చేశారు.సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ తో సహా ఆయన అనుచరులు అందిన కాడికి దోసుకొని తిన్నారని కబ్జాలు చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు.సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో ఇల్లులేని నిరుపేదలకు 900 ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని రెండో విడత 900 ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు.ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం 27వార్డులో అభ్యర్థి అంజుఆరా బేగంతో కలిసి రాచర్ల బొప్పాపూర్ ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేర బేగం,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్,రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి,నాయకులు బండారి బాల్రెడ్డి సాయి ప్రేమ్ కుమార్,షకీల్ వంగా శ్రీకాంత్ రెడ్డి,దేశెట్టి రాజశేఖర్,ప్రవీణ్ కాంగ్రెస్‌పార్టీ మద్దతు దారులతో కలిసి సుమారు 200మంది ఇంటింటికి వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.వార్డులో విశేష స్పందన లభించింది.

# మహిళ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

**-జిల్లా షీ టీమ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 07 :** సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారి సూచనల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈకార్యక్రమంలో భాగంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం ఈరోజు సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో తోడ్పడుతాయి

**-హుజురాబాద్ ఏసిపి మాధవి**

**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 07 :** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నేరాలు నియంత్రణలో ఎంతో తోడ్పడుతాయని హైదరాబాద్ ఎసిపి మాధవి అన్నారు. శనివారం వీణవంక మండల పరిధిలోని బొంతుపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన నరహరి వీరారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు ఒక లక్ష రూపాయల విలువగల 9సీసీ కెమెరాలను గ్రామంలో ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసిపి మాధవి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ..సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రణలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రజలు ముందుకు రావాలని సూచించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నరహరి కోమాల్ రెడ్డి, రాజిరెడ్డి, కొండాల్ రెడ్డిలను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో




సర్పంచ్ బావు సంపత్,ఉప సర్పంచ్ చదువు నర్సింహారెడ్డి,జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ,ఎస్ఐ ఆవుల తిరుపతి,చదువు మహేందర్ రెడ్డి,చదువు జితేందర్ రెడ్డి, తిరుపతి, మంజుల,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మస్జీద్‌లకు చేయూతనిస్తున్న అహ్మద్ బి సాహెబ్ గ్రూప్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 7 :** అంతర్గాం మండలంలోని పలు మస్జిద్లకు ముస్లిం సోదరులకు అహమ్మద్ బి సాహిబా గ్రూప్ యజమాని మహమ్మద్ మాసూం అలీ అండగా నిలుస్తున్నాడని అంతర్గాంకు చెందిన ముస్లిం సోదరులు వివరించారు.అంతర్గాం మండలంలోని పలు మస్జిద్ కట్టడాలకు అలాగే మత గురువుల గృహాల కొరకు,మస్జిద్లలో తన సొంత సొంత ఖర్చులచే పలు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు.అలాగే పేద ప్రజల ఆరోగ్య సమస్యలను కూడా దృష్టిలో పెట్టుకొని మాసుమాలి పేరుపేరునా ఇంటింటికి తన సేవలను అందిస్తున్నారని తెలిపారు.గత పది సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాలను ఆయన చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఇందులో భాగంగా అంతర్గంలోని జామా మస్జిద్,మరియు రెహానా మస్జిద్, అలాగే పొట్యాలలో మత గురువులకు 15వేల రూపాయలు జీతంగా అందిస్తున్నారు.దీంతో ఆయనను అంతర్గా ముస్లిం సోదరులు మస్జిద్లో ఘనంగా సన్మానించారు.తాను పుణ్యప్రాప్తి కోసం ప్రజలకు సేవ చేయడం జరుగుతుందని మహమ్మద్ మాసుమాలి తెలిపారు.

# ఏఐ, మిషన్ లర్నింగ్‌లో ఖని విద్యార్థినికి గోల్డ్ మెడల్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 7 :** గోదావరిఖని సింగరేణి ఉద్యోగి లక్ష్మీ కాంతారావు కూతురు కైలాస మోనా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లర్నింగ్ విభాగంలో బంగారు పతకం సాధించింది.శనివారం హైదరాబాద్ జేఎన్టీయూలో నిర్వహించిన స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పి.కిషన్ కుమార్ రెడ్డి మోనాకు బంగారు పతకంతో పాటు పట్టా అందించి, అభినందించారు.స్థానిక విఠల్ నగర్ నివాసి,సింగరేణి ఆర్జి-3, ఓసిపి -2లో డ్రైవర్‌గా విధులు నిర్వహించే కైలాస లక్ష్మీకాంతారావు,సంధ్యారాణి దంపతుల ద్వితీయ కుమార్తె మోనా ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్,మిషన్ లర్నింగ్ విభాగంలో హుజురాబాద్ కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో డిగ్రీలో యూనివర్సిటీస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగారుపతకం సాధించడంలో తన తల్లిదండ్రుల కృషి,మేనమామ ప్రోత్సాహం ఎంతో ఉందని, కాలేజీ అధ్యాపక బృందం తనకు ఎంతో సహకరించారని తెలుపగా..తల్లిదండ్రు లు మాట్లాడుతూ తమ కుమార్తె సాధించిన విజయంపట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# సమ్మక్క సారలమ్మ హుండీ లెక్కింపు



**చురకలు విలేఖరి వీణవంక ఫిబ్రవరి 07 :** కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారం గా పేరుగాంచిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఎంతో భక్తి శ్రద్ధలతో జరగగా..శనివారం వీణవంక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎండోమెంట్ అధికారుల సమక్షంలో హుండీలు లెక్కించగా రూ.. 765,470 వచ్చినట్లు తెలిపారు.పోలీసులు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు సత్యనారాయణ,రాజయ్య, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి,జాతర నిర్వాహకులు, అన్నమయ్య సేవాసమితి సేవకులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ ఫారానికి విద్యుత్తు అక్రమ వినియోగం

**-చోద్యం చూస్తున్న సెస్ అధికారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 07 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామశివారులో గల ఓ పౌల్ట్రీ ఫారం యజమాని యదేచ్ఛగా ట్రాన్స్ ఫార్మర్‌కు వైర్ కొండిలు తగిలించి మూడు పౌల్ట్రీఫారాలకు విద్యుత్ వినియోగం అక్రమంగా వాడుకుంటున్నారు. ఈ తతంగం దాదాపు రెండు సంవత్సరాల నుండి నడుస్తున్నట్టు తెలిసింది. ఇట్టి పౌల్ట్రీ ఫామ్ లు మండలంలోని ఒక నాయకుడు విద్యుత్ దొంగతనంగా వినియోగించుకుంటున్నారు. ఇట్టి అక్రమ విద్యుత్ వినియోగానికి స్థానికంగా ఉన్న హెల్పర్లు సపోర్ట్ చేయడం వల్ల ఇలాంటి అక్రమ విద్యుత్ వినియోగాలు పౌల్ట్రీ ఫారాలకు స్థానికంగా ఉన్న చిన్న చిన్న పరిశ్రమలకు కూడా హెల్పర్ల సహకారం తో ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారు. కేవలం గృహ అవసరాలకు 500 రూపాయలు లేదా వెయ్యి రూపాయలు సెస్ కు బకాయి ఉంటే డిపి సెక్షన్ వాళ్లు వచ్చి విద్యుత్ కట్ చేసి వెళ్తుంటారు కానీ ఇలాంటి అక్రమాలు సెస్ అధికారుల కంటపడిన చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇట్టి అక్రమ విద్యుత్ వినియోగంపై సెస్ ఎండి స్పందించాలని ఇలాంటి అక్రమాలు ఎక్కడ జరిగిన వీటిపై దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**అక్రమ విద్యుత్ కనెక్షన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాము**
**సెస్ ఎడి శ్రీనివాస్**

సెస్ పరిధిలో ఎక్కడా కూడా అక్రమ విద్యుత్తు వినియోగం జరిగిన అవి తొలగించడానికి ప్రత్యేక దృష్టి పెట్టామని, ఒకవేళ తమ సిబ్బంది ఇట్లాంటి అక్రమ విద్యుత్ వినియోగానికి ప్రోత్సహించిన వారిపై కూడా శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఏడి పేర్కొన్నారు.

# శివ భక్తుల బృందంతో కలిసి భజనలో పాల్గొన్న సర్పంచ్

**-గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలితో సహా సుమారు 120 మంది శివ భక్తులతో పాదయాత్ర**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 07 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ – గొల్లపెల్లి గ్రామానికి చెందిన శివభక్తులు శివ కేశవ ఆలయం నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు శనివారం పాదయాత్ర నిర్వహించారు. శివభక్తుల బృందంతో కలిసి ఉత్సాహంగా ఆట పాట భక్తిశ్రద్ధలతో కూడిన భజనలో శనివారం ఏల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్ సర్పంచి ఇల్లందుల గీతాంజలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న భక్త బృందానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పండ్లు పలాలు,మజ్జిగను బొప్పాపూర్ మాజీ ఎంపీటీసీ వంగాల వసంత్ కుమార్,వంగాల శ్రీనివాస్, మొదుసు బాపురెడ్డిలు సొంత ఖర్చులతో పంపిణీ చేశారు.ప్రతి ఏటా శివరాత్రి పర్వదినం సందర్భంగా పది రోజుల ముందు ఇరు గ్రామాల భక్తులు కలిసి గ్రామస్తులు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సంతోషంగా ఉండాలని పాదయాత్ర నిర్వహిస్తారు అందులో భాగంగా శనివారం ఉదయం 6 గంటలకు బొప్పాపూర్ శివ కేశవ ఆలయం నుండి సర్పంచి ఇల్లెందుల గీతాంజలి తో సహా సుమారు 120 మంది భక్తులు పాదయాత్రగా బయలుదేరి భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో చూపరులను ఆకట్టుకున్నారు, మార్గమధ్యమంలో భక్తబృందంతో సహా సర్పంచి ఇల్లెందుల గీతాంజలి భక్తి పాటలతో ఆటపాట భజన కార్యక్రమంలో పాల్గొన్నారు,మాజీ ఎంపీటీసీ వంగాల వసంత్ కుమార్, వంగాల శ్రీనివాస్,మొదుసు బాపురెడ్డి భక్తులకు పండ్లు ఫలాలు,మజ్జిగను అందజేశారు ,ఈ యొక్క కార్యక్రమంలో భజన భక్తులు శాతాని మల్లారెడ్డి,చింతల ధర్మయ్య,చల్ల మహేందర్ రెడ్డి,మొదుసు బుచ్చిరెడ్డి,వరుస కృష్ణారి,ఇల్లెందుల శ్రీనివాస్ రెడ్డి,మార్పు దామోదర్ రెడ్డి, ల్యాగల లక్ష్మణ్,వరుస శ్రావణి, మొదుసు లక్ష్మి,ఇల్లెందుల జ్యోతి, ల్యాగల పుష్పలత,జర్నలిస్టు బెస్త నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభను చాటండి...ప్రోత్సాహాన్ని పొందండి




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (ముత్తారం) ఫిబ్రవరి 7 :** ప్రతిభను చాటి ప్రోత్సాహాన్ని పొందాలి అని ముత్తారం ఎస్సై రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోస్టర్ను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' పోస్టర్ ను శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో స్థానిక సర్పంచ్ సుధాటి రవీందర్రావు ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీఎం గంగుల సతీష్,ఏ జి ఎం వెంకట్ రాజామ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం అభినందనీయ మన్నారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటు వంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహని స్థాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ. 5లక్షలు,రెండవ స్థానం రూ. 3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు,అలాగే 119 అసెంబ్లీ స్థానాలకు ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ. 1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాల్లో టాపర్లకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ముత్తారం ఎస్సై రవికుమార్ చేతుల మీదుగా పోస్టర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డీజీఎం గంగుల సతీష్ , డివో కొట్టే భూమయ్య ,ఎస్ఓ,సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# 12వవార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**-బీజేపీ అభ్యర్థి కూరమీల శ్రీధర్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్ ఫిబ్రవరి 7 :** హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే.. వార్డును అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తానని కూరమీల శ్రీధర్ అన్నారు. శనివారం గడపగడపకు అయన ప్రచారం నిర్వహించారు. మహిళలు,యువకుల తో అయన నిర్వహించిన ప్రచారానికి మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..తనను గెలిపిస్తే..కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నిధులు తీసుకువస్తానని, సిసిరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని, తాగునీటి సమస్య లేకుండా చేస్తానని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మరోసారి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని,కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేసిందేమి లేదని, ఆ రెండు పార్టీలు ఒక్కటయ్యాయని,దీన్ని ప్రజలు గమనిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జయకేతనం ఎగురవేస్తుందని, తమ వార్డులో బీజేపీ జెండా ఎగరేస్తామన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన పెద్దపల్లి ఆర్డీవో



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 7 :** పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య గెజిటెడ్ అధికారుల క్యాలెండర్ను ఆవిష్కరించారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా క్యాలెండర్లను మరియు డైరీలను పెద్దపల్లి ఆర్ డి వో మరియు తహశీల్దార్లకు తెలంగాణ అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూము రవీందర్ పటేల్,జిల్లా అధ్యక్షులు,పెద్దపల్లి ఆర్ డి వో గంగయ్య,డిఏఓ రమేష్, తహశీల్దార్లు రాజయ్య, బషీర్,యాకయ్య,సునీత, ఈశ్వర్, శ్రీనివాస్, ధీరజ్, గిరి మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధిలో శ్రీధర్ బాబు కీలక పాత్ర

**-ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 7 :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కీలకపాత్ర వహిస్తున్నారని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. శనివారం మంథని మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి జంబోజు శ్రీమతి సమ్మయ్య తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధి పనులే నేడు మంథనిలోని 13 కౌన్సిలర్లు పూర్తిస్థాయిలో గెలుపొందడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే నేడు గెలుపుకు నాంది పలుకుతున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధితో శ్రీధర్ బాబు దగ్గరికి పాత్ర అని అన్నారు. మంథని మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మంథని ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మంథని మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, తోపాటు భారీ ఎత్తున నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దొడ్డు బియ్యం మంచిగున్నయా,,,

# సన్న బియ్యం మంచిగున్నయా,,,

-గత ప్రభుత్వం రేషన్ కార్డు ఒక్కటి కుడా ఇయ్యలే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులు ఇస్తుంది

-సిరిసిల్ల మున్సిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించండి

-రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 07 :** గత బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం మంచిగున్నయా,,, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం మంచిగున్నయా,,,అని రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు ఓటర్లను ప్రశ్నించారు.సిరిసిల్ల మున్సిపాలిటీ లోని 2, 13, 14 వ వార్డుల లో పోటి చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల మద్దతుగా శనివారం ఆయా వార్డులలో ఎన్నికల ప్రచారంలో వి హనుమంతరావు , ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో కలిసి పాల్గొని ప్రసంగించారు.సిరిసిల్ల మున్సిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులందరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వి హనుమంతరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం రేషన్ కార్డు ఒక్కటి కుడా ఇయ్యలే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లేని అందరికీ రేషన్ కార్డులు ఇస్తుందన్నారు, ఎవ్వరి భూములను వారు దున్నుకోవాలి అన్ని రకాల పంటలు పండించుకోవాలి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.సిరిసిల్ల మున్సిపాలిటీ లోని కాంగ్రెస్పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించాలని ఓట్లకు ఆయన విజ్ఞప్తి చేశారు,కాంగ్రెస్పార్టీ అంటేనే ఎస్ సి ఎస్ టి బి సి మైనార్టీల పార్టీ అని బడుగు బలహీన వర్గాల ప్రజలను మహిళలను కోటీశ్వరులను చేయాలని పేదవారికి సరైన న్యాయం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తుందని అన్నారు.అందుకే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇస్తుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఆయన అన్నారు.ప్రజల కోసం మహాత్మా గాంధీ పండిత్ జవహర్లాల్ ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ కుటుంబం ప్రాణాలర్పించిన కుటుంబం అన్నారు , ప్రస్తుతం మతతత్వ పార్టీ బిజెపి మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలను పేర్లను తొలగించి రద్దు చేయాలని కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు ప్రజలు దాన్ని ప్రతిఘటించాలన్నారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును పథకాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు అది కొనసాగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని గుర్తు చేశారు, రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పని చేసిన సమయంలో ఆధునిక టెక్నాలజీ అమలు చేయడం వల్ల నేడు వార్తలను ఎప్పటికప్పుడు తెలుసుకో గలుగు తున్నాం చూడగలుగుతున్నా మన్నారు. భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ నిర్మించిన నాగార్జునసాగర్ లాంటి ప్రాజెక్టులు ఇప్పటికి చెక్కుచెదర లేదని బీఆర్ఎస్ కెసిఆర్ హయములో కట్టిన ప్రాజెక్టులు ఎట్లున్నాయో ఎంత అవినీతి అక్రమాలు జరిగి కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చీటి ఉమేష్ రావు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు ఆయా వార్డులకు చెందిన మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 23వ వార్డులో.. ప్రచారంలో ముందంజలో "లక్ష్మీదుర్గ"

-ప్రచారంలో అందరిని ఆకర్షిస్తున్న ఉన్నత విద్యావంతులైన యువ దంపతులు



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 7 :** హుజురాబాద్ పట్టణం లోని 23వ వార్డులో రసవత్తరపోరు నడుస్తోంది.ఇక్కడ బిజెపి అభ్యర్థిగా పట్టణ బీజేపీ అధ్యక్షుడు తూర్పాటి రాజు సతీమణి కాళిదాస్ లక్ష్మీదుర్గ పోటీ చేస్తోంది.లక్ష్మీదుర్గ ప్రచారంలో ముందుకు దూసుకుపోతోంది.ఈ వార్డులో 1184మంది ఓటర్లుండగా 390బుడిగ జంగాల సామాజిక వర్గానికి చెందిన ఓటర్లుండగా 250 పద్మశాలి ఓట్లు,108ముస్లిం మైనారిటీల ఓట్లున్నాయి.మిగతావి అన్ని సామాజిక వర్గాలకు చెందినవి ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడ బి ఆర్ ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు దీటుగా బీజేపీ అభ్యర్థి కాళిదాస్ లక్ష్మీదుర్గ తూర్పాటి రాజు ప్రచారంలో దూసుకు పోతు న్నారు.లక్ష్మీ దుర్గ ఎంసిఏ పూర్తిచేయగా,తూర్పాటి రాజు ఎం.టెక్ పూర్తిచేసి ఉన్నత విద్యావంతు లుగా ఉన్నారు. తూర్పాటి రాజు బీజేపీలో యువ నాయకునిగా గుర్తింపు పొందారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పించాలని వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, ప్రజల ప్రధాన సమస్యలు పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు.అన్ని వార్డులకంటే .. బుడిగె జంగాల కాలనీ అత్యంత వెనుకబడి ఉందని,కనీస సౌకర్యాలు కూడా లేవని ,గత పాలకులు ఏమాత్రం పట్టించుకో లేదని,ఒకసారి అవకాశం ఇస్తే..వార్డుకు గుర్తింపు తెస్తామని, ప్రజలతో మమేకమై పనిచేస్తామని వారు చెప్తున్నారు.ఇద్దరు ఉన్నత విద్యావంతు లైన యువదంప తుల ప్రచారం ఇక్కడ హోరెత్తుతోంది .గడపగడపకు తిరుగు తూ..ఓట్లు అభ్యర్థిస్తూ.. లక్ష్మీదుర్గ రాజు దంపతులు అందరిని ఆకట్టుకుంటున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బీజేపీ యువనేతలు



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 7 :** హుజురాబాద్ మున్సిపాలిటీలోని 6వ వార్డులో బీజేపీపార్టీ సీనియర్ నేతలు లక్ష్మణ్, రాము ఆ పార్టీకి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి పాడి శాలిని, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భం గా పార్టీలో చేరిన యువ నేతలు రాము, లక్ష్మణ్ మాట్లాడుతూ 6వ వార్డు బిఆర్ ఎస్ అభ్యర్థి బండ సింధుజ విజయం కోసం కృషి చేస్తామని,ఆమె గెలుపు ఖాయమని అన్నారు.

## రామ్ రెడ్డికి నివాళులు అర్పించిన శీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 7 :** మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు శనివారం అర్పించారు.మంథని పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న రాంరెడ్డి కాంప్లెక్స్‌లో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి చిత్రపటానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం రాంరెడ్డి కుటుంబ సభ్యులు సునీల్ రెడ్డి,అనిల్ రెడ్డిను కలిసి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) ఫిబ్రవరి 7 :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్‌పల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు బలపరిచిన 5వ వార్డు అభ్యర్థి ముస్కుల సయేందర్ రెడ్డి ని చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూచిరాజ్‌పల్లి ప్రజలను కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని,మంథని పట్టణ అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తుందని ఆయన స్పష్టం చేశారు.

## మునిసిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సతీమణి ప్రచారం



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఫిబ్రవరి 7 :** మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా పలు వార్డుల్లో శనివారం స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆమె ప్రచారానికి మంచి స్పందన లభించింది. మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. గతంలోనూ బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించారని తద్వారా ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆ పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. 20వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి కొయ్యడ శ్రీదేవి కమలాకర్ తో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**-అల్గునూరు ఎన్నికల ప్రచారంలో మంత్రి దుద్దిళ్ల ఘాటు విమర్శ**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఫిబ్రవరి 07 :** కార్పొరేషన్ ఎన్నికల్లో మెజార్టీ డివిజన్లతోపాటు మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.శనివారం కరీంనగర్ నగర పాలకసంస్థ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూరు గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో 40-45 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని సర్వేలు చెబుతున్నాయని,దీంతో బీఆర్ఎస్,బీజేపీల ఓటమి ఖాయమని తేలిపోవడంతో ఆ పార్టీలు ఉనికి కోసం తండ్లాడుతున్నాయన్నారు.సైద్ధాంతిక వైరుధ్యాలు కలిగిన ఆ రెండు పార్టీలు ఎన్నికల కోసం రహస్యఒప్పందం చేసుకున్నాయని శ్రీధర్‌బాబు మండిపడ్డారు.బీఆర్ఎస్,బీజేపీలు దొందు దొందేనని,ఈ పార్టీలను నమ్ముకుంటే నష్టపోవడం తప్పదన్నారు. బీఆర్ఎస్,బీజేపీల వల్ల అభివృద్ధి సాధ్యం కాదని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారురు. కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు అమలుచేస్తున్నదని మంత్రి చెప్పారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం చేతకాలేదని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా కొత్తగా పేర్ల నమోదుకు అవకాశం కల్పించిందన్నారు.దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తూ పేదల కడుపులు నింపుతున్నామని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం పావలా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు వడ్డీలేని రుణాలు అందజేసిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి సొంతింటి కలను సాకారం చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం విద్యావంతులైన యువతీ యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించడం పూర్తిగా వైఫల్యం చెందిందని శ్రీధర్ బాబు విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి,ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేసిందన్నారు.ఇప్పటికే గ్రూపు-1,గ్రూపు-2,గ్రూపు-3, గ్రూపు-4 పరీక్షలు నిర్వహించి ఉద్యోగ నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు.అలుగునూరు అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి అఖండ మెజార్టీతో గెలిపించాలని శ్రీధర్ బాబు ప్రజలను కోరారు.గోపును గెలిపిస్తే అల్గునూరు అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని,అల్గునూరు చౌరస్తాను మోడల్ చౌరస్తాగా తీర్చిదిద్దుతామన్నారు.మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే గోపు మల్లారెడ్డిని కార్పొరేటర్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఆయన కోరారు. మల్లారెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి సంపూర్ణంగా సహకరిస్తానని, నిధుల మంజూరులో అల్గునూరుకు అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు.ఉన్నోడికి, లేనోడికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించి మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కులాలు, మతాల మధ్య వైషమ్యాలు సృష్టించడం బీజేపీకి పరిపాటిగా మారిందని,ఓట్ల కోసం ఆ పార్టీ పడే పన్నాగాలను ప్రజలు గమనించాలన్నారు.ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన విమర్శించారు.ప్రజలకు సేవ చేయకుండా గత పాలకులు తెలంగాణ సంపదను పూర్తిగా దోచుకున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీలకు గుణ పాఠం చెప్పాలని,అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలకులు వ్యవస్థలను నిర్వీర్యం చేశాయని,బలోపేతం చేయాల్సిన పాలకులు వాటిని బలహీనపర్చాయన్నారు.మహిళా సంఘాల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని,అందులో భాగంగానే పాత బకాయిలను మాఫీ చేయడమే కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తోందన్నారు.గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు సరికదా, కనీసం రేషన్ కార్డుల్లో అదనపు పేర్ల నమోదుకు అవకాశం కల్పించలేకపోయిందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా పేర్ల నమోదుకు వీలుకల్పించిందన్నారు.ఎమ్మెల్యే సతీమణి,అంకిత్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల ఎండీ డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబం నుంచి ఎదిగిన గోపు మల్లారెడ్డికి గ్రామాభివృద్ధి, ప్రజా సేవ చేయాలనే తపన ఎక్కువన్నారు. పట్టుదలతో పనులు సాధించుకోవడంలో మల్లారెడ్డి దిట్ట అని,రాజకీయాలను ఏనాడూ ఆయన తన స్వప్రయోజనాల కు వాడుకోలేదని,మాటకు కట్టుబడి ఉండే మల్లారెడ్డిలాంటి నిస్వార్థపరులు రాజకీయ నేతల్లో అరుదుగా ఉంటారన్నారు.నేల తల్లిని మాత్రమే నమ్ముకున్న గోపు మల్లారెడ్డిని అల్గునూరు ప్రజలు భారీమెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి,డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్,మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్,పార్టీ నాయకులు కంది లక్ష్మీనారాయణ రెడ్డి,కంది అశోక్ రెడ్డి, చిందం కిష్టయ్య,దాసం నాగేందర్, మారం కొమురయ్య,జాప రాఘవ రెడ్డి, జేవీ మల్లారెడ్డి,మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్,ప్రశాంత్ గౌడ్, ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్,అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్,తొర్తి అరవింద్, సుధగోని లక్ష్మీనారాయణ,బత్తిని శ్రీనివాస్ గౌడ్,తుమ్మనపల్లి శ్రీనివాస రావు,శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి,బుధారపు శ్రీనివాస్, గనికంటి లక్ష్మారెడ్డి,పోలు రాము,రమేశ్, చింతల లక్ష్మారెడ్డి,నాంపల్లి తిరుపతి,గొట్టె మధు,పొన్నాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# "గండె" గెలుపు ఖాయమేనా?



**-బిఆర్ఎస్ అభ్యర్థిగా మూడో వార్డు బరిలో గండె శ్రీనివాస్**

**-తన సతీమణి మాజీ చైర్మన్ గండె రాధికతో కలిసి ప్రచారం**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 7 :** హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మధు థియేటర్ ప్రాంతంలోని మూడో వార్డులో గండె శ్రీనివాస్ ప్రచారం అందరిని ఆకట్టుకుంటోంది. యువనేతగా గండె శ్రీనివాస్ రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చారు.అప్పటి మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డితో కలిసి పనిచేసారు. గతంలో కౌన్సిలర్గా పనిచేసారు. అనంతరం బిఆర్ఎస్‌లో చేరారు.గత మున్సిపల్ ఎన్నికల్లో శ్రీనివాస్ సతీమణి గండె రాధిక ఏకగ్రీవంగా కౌన్సిలర్ గా గెలిచి అప్పటి మంత్రి ఈటల రాజేందర్ - జమునారెడ్డి మద్దతుతో చైర్మన్ అయ్యారు. అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అనుచరునిగా గండె కొనసాగుతున్నారు. అయన సూచన మేరకు మూడో వార్డులో పోటీ చేస్తున్నారు. శ్రీనివాస్ కు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో మంచి సంబంధాలున్నాయి. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన గండె శ్రీనివాస్ అన్ని వర్గాలకు అనుకూలంగా పనిచేసారు. సామాజిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారు. ఉప ఎన్నికల సమయంలో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేసారు. ఐతే ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో 3 వ వార్డునుండి బి ఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

**ఆకట్టుకుంటున్న ప్రచారం**

మూడో వార్డు ప్రచారంలో గండె శ్రీనివాస్ దూసుకుపోతున్నారు. అయన తన సతీమణి గండె రాధికతోపాటు కార్యకర్తలు, నాయకులతో విస్తృత ప్రచారం చేస్తున్నారు. తనకు కౌన్సిలర్గా అవకాశం ఇస్తే.. వార్డును మరింత అభివృద్ధి చేస్తానని చెప్తున్నారు. వార్డులో గతంలోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. 2014 నుండి 2025 మధ్య ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని అయన తెలిపారు.హుజురాబాద్ రూపు రేఖలు బిఆర్ఎస్ ప్రభుత్వం నాడు మార్చిందని, హుజురాబాద్ అంబేద్కర్ కూడలి సుందరంగా చేశామని,పట్టణంలో డివైడర్ల నిర్మాణం జరిగిందని,అంతటా సిసి రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందించామని,పారిశుధ్యాన్ని నిర్వహించామని హుజురాబాద్‌కు గుర్తింపు తెచ్చామన్నారు.నాడు ఎమ్మెల్సీగా,తదనంతరం ఎమ్మెల్యేగా పాడి కౌశిక్ రెడ్డి తమకు సంపూర్ణ సహకారం అందించారని,అభివృద్ధికి కృషి చేసారని తెలిపారు.మరోసారి బి ఆర్ ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే.. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామన్నారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్ ఎన్నికల్లో హుజురాబాద్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

# హుజురాబాద్ 16వ వార్డులో "వెన్నెల" దేనా?

**-కాంగ్రెస్ అభ్యర్థిగా విస్తృత ప్రచారం**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, ఫిబ్రవరి 7 :** హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మామిండ్లవాడ వీధిలోని 16 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండ వెన్నెల విస్తృత ప్రచారం చేస్తోంది. ఈ స్థానం జనరల్ మహిళకు రిజర్వు అయినప్పటికీ కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ నిబద్ధతతో పనిచేస్తున్న బండ నవీన్ సతీమణి వెన్నెలకు ప్రాధాన్యం ఇచ్చారు. నవీన్ కాంగ్రెస్ పార్టీకి, ప్రణవ్ కు వీరాభిమానిగా ఉన్నారు. వెన్నెల - నవీన్ దంపతులు గడపగడపకు ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఓటరును కలిసి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, తమను గెలిపిస్తే... వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రణవ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సహకారంతో తీర్చిదిద్దు తామని చెప్తున్నారు. ఉత్సాహవంతమైన వెన్నెల నవీన్ దంపతుల ప్రచారానికి వార్డులో మంచి స్పందన లభిస్తోంది. ఈ వార్డులో ఎస్సి సామాజిక వర్గంతోపాటు, మైనారిటీలు, బిసిలు ఉన్నారు. వీరంతా వెన్నెల నవీన్ కు మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది. వెన్నెల నవీన్ మాట్లాడుతూ.. హుజురాబాద్ 16 వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని, అలాగే హుజురాబాద్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. గడచిన పదేళ్లలో హుజురాబాద్ పట్టణంలో బి ఆర్ ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ఏమి లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు. ఎన్నికల్లో తమను వార్డు ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేసారు.

## దోమల నివారణకు ఫాగింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 7 :** దోమల నివారణకు కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ ద్వారా ఫాగింగ్ చేయడం జరుగుతుందని కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణగౌడ్ తెలిపారు.శనివారం సాయంత్రం మండల కేంద్రంలోని వివిధవాడల్లో దోమల నివారణకు సాగించేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే తమతమఇండ్ల వద్ద చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని మురుగునీరు చేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.మురికి నీరు వల్లనే దోమల పెరుగుదల ఉంటుందని దాంతో విష జ్వరాలు ప్రబలుతాయని సత్యనారాయణ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల వద్ద చెత్తాచెదారని ఉంచకోకుండా రోజు ట్రాక్టర్లో వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రఫీ సోహెల్ తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.